

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## బాయిలర్ పేలి కార్మికుడికి తీవ్ర గాయాలు

**మేడ్చల్, జూలై 1. ప్రభాతవార్త ః**

పరిశ్రమలో బాయిలర్ పేలి కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పారిశ్రామిక వాడలోని ఆల్కలైడ్స్ బయోఆక్టీవ్స్ పరిశ్రమలో మంగళవారం ఉదయం కార్మికులు పనిలోకి వచ్చి పరిశ్రమను నడిపిస్తున్నారు. కంపనీలోని బ్రైలర్ డోర్ అకస్మాత్తుగా ఫోర్స్‌తో తెరుచుకుని అందులో ఉన్న ఆవిరి ఒక్కసారిగా బయటకు వచ్చింది. ఈ ప్రమాదంలో అక్కడే పని చేస్తున్న ఆపరేటర్ శ్రీనివాస్‌రెడ్డికి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అతనికి కాలు ఫ్యాక్చర్‌తో పాటు కాలిపోయాయి. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కోసం అతనిని నగరంలోని ఆస్పత్రికి తరలించారు. కాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఏసీపీ తెలిపారు.

## డిఎంహెచ్‌ఒగా డాక్టర్ కె.లలితాదేవి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై1,ప్రభాతవార్త ః**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కె.లలితా దేవి మంగళవారంబాధ్యతలుస్వీకరించారు. గతంలో పనిచేస్తున్న జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో డాక్టర్ లలితాదేవి బదిలీపైవచ్చారు.హనుమకొండజిల్లాలో ప్రోగ్రామ్ ఆఫీసర్ (డిటిటి)గా పనిచేస్తున్న డాక్టర్ లలితాదేవి ని వికారాబాద్ జిల్లా నూతన డీఎంహెచ్‌ఓగా రాష్ట్ర ప్రజారోగ్య సంచాల కులు డాక్టర్ రవీందర్‌నాయక్ బదిలీపై పంపడం జరిగింద ని అధికారులు తెలిపారు. డాక్టర్ లలితాదేవి విధుల్లో చేరిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుదీర్‌లనుమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడమే చేవెళ్ల ఎంపి లక్ష్యం

### స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ మండల కోఆర్డినేటర్ రాములు



**షాబాద్, జులై 1, ప్రభాతవార్త:** పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడమే చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి లక్ష్యమని స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ మండల కోఆర్డినేటర్ రాములు అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను పరిశుభ్రం చేసి మాట్లాడారు. చేవెళ్ల డివిజన్లోని అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేసేందుకు స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం చేవెళ్లఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను అధికారులు పట్టించుకోకుండా నిరక్షంగా వదిలేయడంతో వాటిని పరిశుభ్రం చేసేందుకు స్వచ్ఛందంగా స్వచ్ఛవిద్యాలయ కార్యక్రమాన్ని ప్రారంభించారని కొనియాడారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పాఠశాలలో మంచి వాతావరణం, పరిశుభ్రత ఏర్పడింద న్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. సిబ్బందిసంజీవ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ ఉపాధ్యాయురాలు అంతిరెడ్డిగ్రామస్తులురామస్వామి,మహేందర్ తదితరులున్నారు.

## హత్య కేసులోని నిందితులకు జ్యూడిషల్ రిమాండ్



**దౌల్తాబాద్,జులై 01,ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లాదౌల్తాబాద్ మండలంలోని బండివాడ తండా,హనుమానాయక్ తండా వ్యక్తుల మధ్య బాట వ్యవహారంలో వివాదం జరగగా ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటనలో మంగళవారంరోజు క్రైమ్ నెంబర్ 79/2025 యు/ఎస్ 103(1),118(1) ఆర్/డబ్లు 3(5) బిఎన్‌ఎస్ ఆఫ్ పి.ఎస్ దౌల్తాబాద్ నందుగల మర్డర్ కేసులో నిందితులైన హనుమానాయక్ తాండాకు చెందిన ధనావత్ జైపాల్ నాయక్,ధనావవత్ రాములు నాయక్,ధనావత్ మాన్యానాయక్, ధనావత్ విజయ్ నాయక్,ధనావత్ వెంకట్ నాయక్,ధనావత్ రవి నాయక్ మరియు అమ్రీ బాయిలను అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కొరకు తరలించడం జరిగిందని కొడంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్ శ్రీధర్‌రెడ్డి తెలియజేశారు. దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లారెడ్డి యూనివర్శిటీని సందర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



**మేడ్చల్, జూలై 1. ప్రభాతవార్త ః**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి యూనివర్శిటీకి మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరిష్‌రావు విచ్చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన యూనివర్శికి మర్యాద పూర్వకంగా విచ్చేసిన ఆయనను ఎమ్మెల్యే మల్లారెడ్డి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, కళాశాల అద్యాపకులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతు ఐడి కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**యాచారం,జులై 1,ప్రభాతవార్త :**

భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రేషన్ ను రైతులందరూ జూలై 8 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని యాచారం వ్యవసాయ అధికారి రఘునాథ్ తెలిపారు. మంగళవారం ఓ ప్రకటనలో తెలుపుతూ.. భూమి ఉన్న రైతులందరూ రైతు రిజిస్ట్రేషన్ ని తక్షణమే చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు ఆధార్‌కిలింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకొని రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రైతురిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్న రైతుల కు వ్యవసాయానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం పథకాలను అర్హత సాధిస్తారు అన్నారు. పొలంలోని సర్వే నెంబర్ ప్రకారం ఏ పంటలు వేశారో తప్పనిసరిగా ఏఈవో కు తెలియజేసి నామోలు చేసుకోవాలన్నారు. యాచారం క్లస్టర్ రైతు వేదిక భవనంలో యాచారం, మొగుళ్ళవంపు నందివనపర్తి, నస్దిక్ సింగారం,అయ్యవారిగూడ, తక్కలపల్లి, తక్కలపల్లి తండా, గ్రామాల రైతులు ఏఈఓ సంతోష్ కుమార్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. మేడిపల్లి రైతు వేదిక భవనంలో ఏ ఈ ఓ ఎం రమేష్ కు మేడిపల్లి,నక్కర్త, నానక్ నగర్, కొత్తపల్లి, తాడిపర్తి, కురుమిద్ద గ్రామాల రైతులు సమాచారం ఇవ్వాలన్నారు. మాల్ రైతు వేదిక భవనంలో ఏఈఓ వసంతకు నల్లవెల్లి,మాల్, మంతన్ గౌరెల్లి,మంతన్ గౌడ్, సుల్తాన్పూర్, చింతపట్ల , తమ్మలోని గూడ గ్రామాల రైతులు సమాచారం ఇవ్వాలన్నారు. చౌదర్పల్లి రైతు వేదికలో ఏ ఈ ఓ రాధమ్మకు గున్గల్,గడ్డ మల్లయ్య గూడ,చౌదర్పల్లి, మొండి గౌరెల్లి, తూలే కుర్దు, ధర్మన్నగూడ గ్రామాల ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులందరూ సమయం పరిధిలో రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచన చేశారు.

# భూభారతి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

### కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి అర్బన్, జులై 01,ప్రభాత వార్త:** భూభారతి దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నుండి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, నజరి నక్షా తయారి, బిఎల్‌ఓలకు శిక్షణ నిర్వాహణ పై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓటర్ల కంటే ఎక్కువగా ఉంటే అదనపు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కొత్త పోలింగ్ స్టేషన్లలకు బీఎల్‌ఓలను నియమించాలని సూచించారు.

ఎన్నికలకు సంబంధించిన అన్ని శిక్షణా కార్యక్రమాలను ఈ నెల 3వ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించాలని, అందుకు మాస్టర్ ట్రైనర్లను నియమించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో పాటు జిల్లాలోని జీహెచ్‌ఎంసీ పరిధిలో నజరీనక్షాకు సంబంధించి ఆయా పోలింగ్ స్టేషన్ల సరిహద్దుల్లోకి వచ్చే అన్ని కుటుంబాలు, ప్రతి ఇంట్లోని ఓటర్ల సంఖ్య సమగ్ర సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఉన్న ఇంటి నెంబరు ఓటరు లిస్టులో ఉన్న ఇంటి నెంబరు సరి చూసుకోవాలి అని అన్నారు.

భూ భారతి చట్టం అమలులో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో వచ్చిన 22,096 దరఖాస్తులలో 21, 718 ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల నమోదులో సాంకేతిక లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈ నెల 10వ తేదీ వరకు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్ ను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్‌ఓ సంగీత, కలెక్టరేట్ సూపరిటెండెంట్లు, ఆర్డీఓలు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు

# మండలంలోనే సుసంపన్న గ్రామం 'అర్కతల'

### టిఎస్ఐఐసి ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లతో మారిన రూపురేఖలు



టి ఎస్ ఐ ఐ సి భూ భాగంలో నిర్మిస్తున్న వెడల్పయిన రోడ్డు

### ప్రజలకు మేలు చేసిన భూపరిహారం

**నవాబుపేట జూలై 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్కతల నేడు మండలంలోనే అత్యధిక ప్రాధాన్యతగల గ్రామంగా చెప్పవచ్చు. ఒకప్పుడు సరైన మంచినీటి సౌకర్యానికి పాడి పంటలకు నోచుకోని గ్రామం నేడు అన్ని విధాలుగా భోగభాగ్యాలతో తులతూగుతోందని చెప్పవచ్చు. అందుకు ప్రధాన కారణం ఈ గ్రామ రెవెన్యూ పరిధిలోని వందలాది ఎకరాల్లో టిఎస్ఐఐసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం చేస్తున్న అభివృద్ధియేనని గ్రామస్తులు భావిస్తున్నారు. గ్రామం రెవెన్యూ పరిధిలో అధిక విస్తీర్ణం రాతినేల కావడంతో ఇక్కడ రాతిని తీసి ఇళ్ళ నిర్యాణాలకు సరఫరా చేసే కుటుంబాలు, గుట్ట ప్రాంతం కావడంతో గొర్రెలు, మేకలను పోసిస్తూ ఉపాధి పొందేవారు కొందరు, వ్యవసాయంపై ఆధార పడి జీవించేవారు కొందరు ఉన్నారు. ఈ నేపథ్యంలో దిదిన గండంగా సాగిన జీవనప్రమాణాలు ఉండేవి, నేడు అందుకు భిన్నమైనా పరిస్థితులు ఏర్పడినాయి. రాళ్ళతో, కొండలు గుట్టలతో ఉన్న రెవెన్యూ విస్తీర్ణంలోని భూమిలో నేడు ఇదివరకు ఎవ్వరు ఊహించని విధంగా విశాలమైన రోడ్ల నిర్మాణాలతో కొంగొత్తగా దర్శణమిస్తున్నాయి. టి ఎస్ ఐ ఐ సి ఏర్పాటు చేస్తున్న స్థలంలో వ్యవసాయం చేసుకుంటున్న లావుణి పట్టాలు పొందిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 16 లక్షల రూపాయలను అంధించింది. ఈ నేపథ్యంలో వచ్చిన డబ్బులతో ఇతర ప్రాంతాల్లో పట్టా భూములు కొనుగోలు చేసుకుని స్థిరాస్థి పరులైయ్యారు. కొందరు ఇళ్ళ నిర్మాణాలు చేసుకున్నారు. ఇతరాత్ర వ్యాపారాలు చేసుకుంటూ పుణరావాసం పొందుతున్నారు. టి ఎస్ ఐ ఐ సి చేస్తున్న అభివృద్ధి ద్వారా పరిసర ప్రాంతాల్లో విరివిగా వెంచర్లు వెలిశాయి. ఈ నేపథ్యంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దాదాపుగా రోడ్డు ప్రక్కన భూమి విలువ నేడు రెండు కోట్ల రూపాయలు పలుకుతోంది. వేలల్లో ఉన్న భూమి ధర ఏకంగా కోట్ల రూపాయలకు పెరగడంతో రోడ్డు ప్రక్కన భూములున్న వారు కుబేరులవుతున్నారు. గ్రామ రూపురేఖలు మారాయి ఎత్తైన భవనాలు దర్శనమిస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ నిర్మాణాలు ప్రారంభమైతే గ్రామానికి మరింత మంచి రోజులు రానున్నాయి. అదేవిధంగా ఈ గ్రామ రెవెన్యూకు అనుకుని ఉన్న మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామం రెవెన్యూ పరిధిలోని వందలాది ఎకరాల భూమిని కూడా టి ఎస్ ఐ ఐ సి కి కెటాయించారు. ఈ క్రమంలో కూడా ఎన్కతల గ్రామం దశకూడా తిరగనుంది. ఇప్పటికే భూములు కోల్పోయిన వారికి తగిన పరిహారం కూడా చెల్లించారు. అభివృద్ధి పనులకోసం టెండర్ల ప్రక్రియ



ఎన్కతల నుండి ఆర్కతల వరకు నిర్మించిన డబుల్ రోడ్డు

ప్రారంభమైనట్లు సమాచారం. ఇప్పటికే ఒక వరుస రోడ్డుగా ఉన్న రోడ్డును గత సంవత్సరం రెండు వరుసల రోడ్డుగా నిర్మాణం చేశారు. దీంతో రవాణా పరంగా మెరుగైన సౌకర్యం ఏర్పడింది. టి ఎస్ ఐ ఐ సి అభివృద్ధి పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. పూర్తి భావ్యరూప్యత వచ్చేనాటికి ఆర్కతల గ్రామ నైసర్గిక స్వరూరం పూర్తిగా మారనుంది. అయితే మోమిన్‌పేట ప్రధాన రోడ్డు నుండి ఆర్కతల వరకు నిర్మించిన రెండు వరుసల రోడ్డును గ్రామం మీదుగా మండల కేంద్రానికి ఉన్న ఒక వరుస రోడ్డును కూడా రెండు వరసల రోడ్డుగా నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండ కేంద్రం నుండి కూడా ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు అధికంగా కొనసాగుతున్నట్లు వారు చెప్పారు. ఈ నేపథ్యంలో రెండు వరసల రోడ్డు నిర్మాణం అనివార్యమని వారు భావిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయించాలని కోరుతున్నారు.

# దేశంలో స్వదేశీ ఉద్యమం చేయాలి

**చేవెళ్ల, జూలై 1, ప్రభాతవార్త**

దేశంలో స్వదేశీ ఉద్యమం చేయాలని, ప్రస్తుతం దేశంలో స్వదేశీ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర స్వదేశీ జాగరణ మంచ్ కో కన్వీనర్ బేంగాల్ ఈశ్వర్ జీ అన్నారు. మంగళవారం స్వదేశి జాగరణ్ మంచ్ అద్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య డీగ్రీ కళాశాలలో స్వదేశి వస్తువుల వినియోగం, అవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ఏర్పాటు సమావేశంలో రాష్ట్ర స్వదేశీ జాగరణ మంచ్ కో కన్వీనర్ బేంగాల్ ఈశ్వర్ జీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులను వాడాలన్నారు. భారత దేశం ప్రపంచ మానవాళికి అదర్శంగా నిలువాలని, స్వదేశీ జాగరణ మంచ్ దేశంలోని రైతులను, వ్యాపారులను, కార్మికులను సంఘటితం చేసి దేశీ వస్తువులను వాడాలని,వాటి ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, నూతన ఉద్యోగ అవకాశాలు యువతకు లభించి మరింత స్థానిక వస్తువులకు డిమాండ్ పెగిరితే అభివృద్ధి చేందుతున్నారు.సదేశీ సురక్ష స్వాలంబన్,అభియాన్ సాధించే దిశగా ముందుకు వెల్లాలన్నారు.

ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు విదేశీ వస్తువులు వాడుతూ స్వదేశీ ఆర్థిక వ్యవస్థను కొల్లకొడుతున్నామన్నారు.చైనా, టర్కీ,అమేరికా వస్తువులు వాడొద్ద న్నారు.ప్రపంచంలో భారత్ 3వ ఆర్థిక దేశంగా ఎదగడానికి మనం వాడే వస్తువుల నుండి మొదలుకొని స్వదేశీ పరిజ్ఞానంతో స్వదేశీ ఉత్పత్తులు మరింతగా బయటకు రావాలన్నారు.పేద్ద మాల్స్‌లో వస్తువులు కొనుగోలు చేయకుండా ఊర్లలో ఉండే దుకాణాల్లో వస్తువులు కొంటే స్వయం ఉపాధి పొందే వ్యక్తులను ప్రోత్సహించినట్లు




శ్రీ చైతన్య డీగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్వదేశి వస్తువుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర స్వదేశీ జాగరణ మంచ్ కో కన్వీనర్ బేంగాల్ ఈశ్వర్ జీ

అవుతుందన్నారు.ఆన్‌లైన్ మార్కెటింగ్‌లో పాతుకుపోయిన ఫ్లిప్‌కార్డు, అమోజాన్, స్విగ్గి జోమాటో విదేశీ కంపనీలకు వంత పాడకుండా దగ్గరలోని దుకాణల్లో వస్తువులను కొనుగోలు చేయాలన్నారు.

పాలమూరు విభాగ్ కన్వీనర్ టి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్వదేశీ ఉద్యమం కళాశాలల్లోనేకాకుండా గ్రామస్థాయిలో కూడ తీసుకుపోవాలన్నారు.. కళాశాలప్రిన్సి పాల్‌శేఖర్, కళాశాలయాజమాన్యం,ఉపాద్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి బిజెపి నేతలు



**యాచారం, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్ష ప్రమాణ స్వీకారానికి మంగళవారం యాచారం పార్టీ శ్రేణులు అధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలోబయలుదేరారు.రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్రరావు ఎన్నికైన సందర్భంగా ప్రమాణస్వీకారోత్సవానికి నూతన ఉత్సాహంతో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బయలుదేరారు. పార్టీమాజీ మండల అధ్యక్షుడు తాండరవీందర్, సీనియర్ నాయకులు గోగికర్ రమేష్, కృష్ణ, రమేష్, శ్రీశైలం,చేట్టిమల్ల శ్రీకాంత్, సాయి యాదవ్, శ్రీనాథ్, శ్రీనాథ్, శేఖర్‌బయలుదేరారు.

## ఘనంగా జాతీయ వైద్య దినోత్సవం



**యాచారం,జులై 1, ప్రభాతవార్త :** జాతీయ వైద్యులదినోత్సవంపురస్కరించుకొని యాచారం మండలపరిధిలోనినజ్దిక్ సింగారం గ్రామంలోని ఆయుర్వేద ఆసుపత్రిలో డాక్టర్ ఇంద్రాను గ్రామస్తులు కలిసిఘనంగా సన్మానించారు. డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ.. భారతప్రభుత్వం 1991 జులై1ని జాతీయ వైద్యుల దినోత్సవం గా ప్రకటించింది అన్నారు. వైద్యుల, వైద్య నిపుణులు ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ సమాజ సేవ చేసే అరుదైన వృత్తి అమూల్య మైనదిగా భావించి గౌరవప్రదంగా ఈరోజును వైద్యదినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. మానవమనగడకు ముఖ్య కారణాలైన విద్యం,వైద్యం రెండుకళ్ళ లాంటివనితెలిపారు.వైద్యంతోఎన్నో ప్రాణాలనుకాపాడడం జరుగుతుందని తెలిపారు. మాజీసర్పంచ్ వన్నవాడ అరుణమ్మ పాండు రంగారెడ్డి, ఇరుపాక నర్సిరెడ్డి, ఆదిరెడ్డి రాజిరెడ్డి,ఆదిరెడ్డిరాఘవేందర్‌రెడ్డి,నడ్డి విజయ్ కుమార్, ఎర్రజంగయ్య, మచ్చనరసింహ దారరాములు గ్రామస్తులుపాల్గొన్నారు.

# ఆమనగల్లును అన్ని విధాలుగా అభివృద్ధిచేస్తాం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, జూలై1,ప్రభాతవార్త :** ప్రభుత్వ సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతామని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని, ప్రజావసరాలకనుగుణంగా అభివృద్ధి పరిచి ప్రజాకాంక్ష నెరవేరుస్తామని ఆయన పేర్కొన్నారు.మున్సిపాలిటీ 15వ ఆర్థిక నిధులు రూ.26లక్షలతో పట్టణంలోని ధరణి వెంచర్, ఎస్వి వెంచర్‌లో ఏర్పాటు చేసిన రెండు ఓపెన్‌జిమ్‌లను మున్సిపాలిటీ కమీషనర్ శంకర్‌నాయక్ అధ్యక్షతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పూర్వపు సమితి ఆమనగల్లుకు పూర్వ వైభవం తీసుకురావడానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో అవసరమైన మౌలిక వసతులతోపాటు పట్టణాభివృద్ధికి కావలసిన అన్ని వసతులు సమకూరుస్తామన్నారు. మున్సిపాలిటీలను పట్టణాలకనుగుణంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్నాయని, వ్యాయమం శారీరక ఎదుగుదలతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. నేటికనుగుణంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉన్న ఓపెన్‌జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తెల్లమళ్ళ జగన్, గుర్రం కేశవులు, పట్టణ అధ్యక్షుడు అలీమ్, వస్పుల శ్రీశైలం, కృష్ణనాయక్, మెకానిక్‌బాబా, తాళ్ళరవిందర్,విజయ్‌నాయక్, పర్వతాలు, ఖాదర్‌ఖాద్రి, విజయ్‌రాథోడ్, కరీం, మల్లేశ్‌నాయక్, పూసలి సత్యం, రహీమ్ తదితరులు ఉన్నారు. రోడ్డు వెడల్పు పనుల పరిశీలన.. ..ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్లు–మాడ్గుల ప్రధాన రహదారి వెడల్పు పనులను మంగళవారం కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ నుండి సందబావి వరకు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఆమనగల్లులో పర్యటించిన ఆయన అక్కడికి చేరుకుని జరుగుతున్న పనులను సంబంధితశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలసత్వం వహించకుండా త్వరతగతిన విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణతో మాడ్గుల రహదారిపై ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం సూచిక బోర్డు



**నవాబుపేట జూలై 1,ప్రభాతవార్త :** మండల అభివృద్ధి కార్యాలయానికి అతి చేరువలో నిత్యం సంబంధిత అధికారులు రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డు ప్రక్కన సరిహద్దును సూచించే బోర్డు ఈదురు గాలికి విరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నది. ఈ బోర్డును పటినంచుకోక పోవడం విడ్డూరం. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా మిగిలింది. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఈ చిన్న బోర్డును గ్రామ కార్యదర్శి కానీ గ్రామ ప్రతినిధులు కానీ చర్యలు తీసుకోవడానికి ముందుకు రాకపోవడం విచారకరం. ఈ సమస్య చిన్నదే అయినప్పటికి చిత్తశుద్ధిని పనితీరును శంఖించేదిగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పంధించి సూచిక బోర్డును సరిచేయించాల్సి న అవసరం ఉంది. అంతేకాకుంగా ఈలాంటి ఘటనలు మరెక్కడైనా జరిగి ఉంటే ఆరాదీసి చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఉంది.

### విద్యుత్ సమస్యను తీర్చండి

**నందిగామ జూలై1 :ప్రభాతవార్త:** నందిగామ మండలం జంగోని గూడ పృథ్వీ కాలనీలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సత్వరమే విద్యుత్ సమస్యను తొలగించాలని మంగళవారం నందిగామ ఏ శ్రీధర్ కు కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. తరచూ కరెంటు కోతలతో సతమతమవుతున్నావ ని నూతనంగా ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని వారు వినతి పత్రం అందజేశారు

### అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**దౌల్తాబాద్,జులై 1,ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం లోని గోకఫస్ల వాద్ గ్రామ ంలో చోటు చేసుకుంది. దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గోకఫస్లవాద్ గ్రామానికిచెందినకోనేటి దామోదర్‌రెడ్డి (42), సోమవారం రోజు ఉదయం నుండి బాగా త్రాగి రాత్రి అన్నము తిని తనస్నేహితుడుఅయిన జాకీర్‌అలీ ఇంట్లో పడుకున్నాడు. మరుసటిరోజు అనగా మంగళవారంరోజు ఉదయం 6గంటలకు అనుమానస్పద స్థితిలో మృతి చెండం జరిగిందని మృతుడి భార్య కొనింటి ప్రభావతి తెలపడం జరిగిందన్నారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### దొంగతనం యత్నం..ఇద్దరిని పోలీసులకు అప్పగింత

**కీసర,జులై1, ప్రభాతవార్త:** కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని దాయరలో మంగళవారం జరిగిన దొంగతనం ప్రయత్నాన్ని స్థానిక రైతులు అడ్డుకొనిఇద్దరు అనుమానితులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. స్థానిక రైతు నక్క రాములు వ్యవసాయ క్షేత్రంలో ఉన్న బోరు మోటార్లు, డోర్లు తదితర పరికరాలను దొంగిలించేందుకు వచ్చిన ఇద్దరిని రైతులు గమనించారు. వెంటనే సమీపంలో ఉన్న రైతులు నక్కబాబు, నక్క కృష్ణ, గణేశ్, నక్క పెద్ద కృష్ణలు వెంటనే స్పందించి చాకచక్యంగా అనుమానితులను అడ్డుకొని పట్టుకున్నారు. పట్టుబడిన ఇద్దరు బీబీనగర్ మండలం జియపల్లికి చెందిన వారుగా భావిస్తున్నారు. సంఘటపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని రైతులు కోరారు. పట్టపగలే దొంగతనానికి పాల్పడుతున్న వారిపై విచారణ జరిపించాలని, గతంలో కూడా ఇలాగే మోటార్లు, వైర్లు చోరీ చేసిన సంఘటనలు ఉన్నాయనివారివద్దమరిన్నివివరాలు వెలికితీసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన

**కీసర, జూలై 1, ప్రభాతవార్త:** 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక సూచనలో భాగంగా మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాలలో అంటువ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ మేనేజర్ ఎన్.వెంకట్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొని డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు నివారణ, ఇంటింటికి తిరిగి పొడి, తడి వ్యర్ధాలపై అవగాహన కల్పించారు. వీధి, పెంపుడు కుక్కలపై ఏబీసీ ప్రచారం, వాణిజ్య లైసెన్స్, ఎస్‌హెచ్‌జి ఏర్పాటు సర్వే, ఎస్‌హెచ్‌జి ధృవీకరణ, వీధి విక్రేత అవగాహన, భువన్ సర్వే, పబ్లిక్ టాయిలెట్ సందర ్శన, భూగర్భ మురికికాలువలో చెత్త తొలగింపు, ఇంటింటికి మొక్కల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.ప్రభు, స్నేహమహిళా సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### టిబి బాధితులకు టిడిఆర్ ఇవ్వాలి



**ఘట్‌కేసర్, జూలై1,ప్రభాతవార్త:**ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెనలో భాగంగా నష్టపరిహారం పొందకుండా కోర్టును ఆశ్రయించిన 11 మంది బాధితులకు టిఆర్‌ఆర్ ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు కీసర ఆర్‌డిఓ సూచించారు. ఘట్‌కేసర్ తహశీల్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, ఆర్‌ఓబీ బాధితులతో ఆయన సమావేశం నిర్వహించారు. బాధితులు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం తీసుకోకుండా కోర్టును ఆశ్రయించడంతో రోడ్డు వెడల్పు కాకుండా వంతెన పనులు సంవత్సరాల తరబడి కొనసాగుతున్నాయని తెలిపారు.11మంది బాధితులు కోర్టును ఆశ్రయించగావారితో ఆర్‌డిఓమాట్లాడుతూ ట్రాన్స్‌ఫరబుల్ డవలప్‌మెంట్ రైట్స్ (టిడిఆర్) ద్వారా న్యాయం చేసేందుకు అధికారులు సహకరిస్తారని తెలిపారు. బాధితుల నుంచి టిడిఆర్ స్వీకరించే ప్రక్రియ పూర్తి చేసి రోడ్డు విస్తరణ చేయడం ద్వారా వంతెన పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా బాధితులు టిడిఆర్‌పై నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం ఇవ్వాలని ఆర్‌డిఓనుకోరారు. ఈసమావేశంలో తహశీల్దార్ డిఎస్.రజిని, నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్, టిపిఓ రాజీవ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, బాధితులు లగ్గోని దాసు, కొమ్మిడి కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, అరుణ, జైనులబుద్దీన్,సత్యనారాయణ, వెంకటేశ్, శివప్రదీప్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు

### .అంబేడ్కర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో జంపన ప్రతా ప్ పూజలు

**అడ్డగుట్ట,జూలై 1 ప్రభాతవార్త:** బల్కంపేటలోని రేణుక ఎల్లమ్మ ఆలయం కళ్యాణంతో పాటు నగరంలోని అన్ని ఎల్లమ్మ ఆలయాల్లో కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం 3వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతినిధులు దాల్ రాజు, ఇల్లందుల శంకర్, సన్నీ, సంతోష్, చంటీ, వీరేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

---

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

## వైద్యులను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త,జులై1 :** డాక్టర్స్ డేను పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏసీపీ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ప్రాణం పోయగల శక్తి ఒక్క వైద్యుడికే ఉందని, ప్రాణాలు కాపాడే క్రమంలో ఒకవేళ వైద్యులు విఫలమైతేవారి పట్ల దురుసుగా ప్రవర్తించడం మానుకోవాలని, ప్రతి వైద్యుడుప్రాణం పోయడానికే ప్రయత్నిస్తాడని అన్నారు. అనంతరం ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైద్యుల పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని అన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొని పలువురు వైద్యులను సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు రక్తదానం చేశారు. డాక్టర్స్ డేను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకితభావంతో, నిస్వార్థ సేవతో ఆరోగ్యవంతమైనసమాజం కోసం అహర్నిషలు శ్రమిస్తున్న వైద్యులకు డాక్టర్స్‌దేశుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ సీఐవిజయ్‌కుమార్, వైద్యులు నాగవర్ధన్ రెడ్డి, కార్తీక్, ప్రతాప్‌కుమార్, దిలీప్‌చంద్ర,దయానంద్,విజయలక్ష్మీ, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, రమేష్ బండారి, మల్లప్ప, శ్రీనివాస్ రాథోడ్, లయన్స్ క్లబ్‌సభ్యులు మదన్ మోహన్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, శరత్‌చంద్ర బాబు, శివనాగయ్య, కమ్మదనం




సుధాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, స్థానిక వైద్యులు బండారు రమేష్, అనురాగ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం,చెందితిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, కృష్ణారెడ్డి, గుర్రంపల్లి రవీందరనరెడ్డిఇబ్రహీంరఘు నాయక్, మహమూద్, కృష్ణ, సుదర్శన్ గౌడ్, సీతారాం,శ్రీశైలంగౌడ్,శ్రీకాంత్‌రెడ్డి,రఘు గౌడ్ శ్రీనునాయక్, ముబారక్ అలీఖాన్, లింగారెడ్డిగూడఅశోక్‌లు పాల్గొన్నారు.

## పేద రైతుల జోలికొస్తే ఊరుకోం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జులై1) :** షాద్‌నగర్ నియోజకవర్గంలో నిరుపేద రైతులను మోసం చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామ భూ బాధితులు కొత్తపల్లి నరసింహ్మా రెడ్డి, వినోదలను ఆయన కలుసుకున్నారు. మోసపూరిత పద్ధతిలో తమ పేరిట ఉన్న భూములను గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి, అతని తండ్రి సుభాన్ రెడ్డి, మరికొందరు అక్రమ పద్దతులతో పట్టా మార్పిడి చేయించడం తదితర వ్యవహారాల్లో మీడియా కథనాలపై స్పందించిన ఎమ్మెల్యే శంకర్, ఆర్డీవో ఎన్‌ఆర్.సరిత, మండల తహసీల్దార్ పార్థసారధి తదితరులు బాధితులకు సహకారం అందించే విషయంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో మాట్లాడి మోసానికి గురైన కొత్తపల్లి వినోద, కొత్తపల్లి నరసింహ్మారెడ్డిల భూమిని తిరిగి వారికి వచ్చే విధంగా అధికారులు కృషి చేస్తుండడంతో సదరు రైతులు ఎమ్మెల్యేను కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు.ఈ వ్యవహారంలో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఎమ్మెల్యే చర్చలు సఫలీకృతమై పేద రైతుల భూమి ఇతరులకు రిజిస్ట్రేషన్ అయిన క్రమంలో దానిని రద్దు చేయడం పట్ల చిల్కమర్రి గ్రామస్థుల తరఫున గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ సదరు భూ బాధితులను పలకరించి ధైర్యం చెప్పారు. ఎవరికీ ఏ అన్యాయం జరగనివ్వనని, నిరుపేద రైతాంగాన్ని మోసం చేస్తే సహించనని, ఈ విషయంలో మోసానికి పాల్పడ్డ ఎంతటి వారైనా కఠిన చర్యలు ఎదుర్కోక తప్పదని పేర్కొన్నారు.

### సొంత నిధులతో బోరు వేయించిన మామిడి సిద్ధార్థ రెడ్డి



**కొత్తూరు,ప్రభాతవార్త,జులై1 :** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో కొంతకాలంగా నెలకొన్న త్రాగునీటి సమస్యకు కాంగ్రెస్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి శాశ్వత పరిష్కారం కల్పించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు తన సొంత ఖర్చులతో ఒక లక్ష రూపాయల వ్యయంతో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నీటి కొరతపై స్థానికులు తెలిపిన నేపథ్యంలో బోరు వేయించానని, ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని అన్నారు. బోరుద్వారా నీరు పుష్కలంగా అందుతుండడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో రాత్రిపూట వెలుతురు కోసం సొంత నిధులతో 20 విద్యుత్ స్తంభాలు, కరెంటు వైర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ఈ చర్యలు గ్రామాభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తున్నాయి. ఇలాంటి ప్రజా సేవ చేపట్టినందుకు గ్రామస్థులు మామిడి సిద్ధార్థ రెడ్డి అభినందించారు. అలాగే మరిన్ని విషయంలో ముందుండి సేవలందించాలని ఆకాంక్షించారు. మాజీ ఉప సర్పంచ్ పాముల రమేష్, లచ్చిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి



**తాండూరు,జూలై1, ప్రభాత ్వార్త:** వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని టిపిసిసి జిల్లా అధ్యక్షులు రామ్మోహాన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యేమనోహార్‌రెడ్డి అన్నారు తాండూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో తాండూరు పట్టణం, మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్పాటుచేసిన ్కార్యక్రమంలోపార్టీజిల్లా అధ్యక్షులు రామ్మోహాన్‌రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు వినోద్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్, అధికార ప్రతినిధి నరేందర్ తదితరులతో కలిసి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీకి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానంఉంటుందని తెలిపారు. పార్టీకోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా పార్టీ పదవులు వరిస్తాయని అన్నారు. రాబోయే స్థానికసంస్థలు మున్సిపల్‌ఎన్నికల్లో ఎంపిటిసి, సర్పంచ్, కౌన్సిలర్ టిక్కెట్‌లునాయకులు, కార్యకర్తలతో చర్చించే ఇవ్వడం జరుగుతుంద ్ని స్పష్టం చేశారు. 10ఏళ్ల బిఆర్‌ఎస్ అసమర్ధ పాలన, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిఏడాదిన్నరలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలను పట్టణంతో పాటు, గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేయాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మరోసారి పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సూచనలతో అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



**షాద్‌నగర్, ప్రభాతవార్త,జులై1 :** పసిపిల్లలు చదువుకునే అంగన్‌వాడీ కేంద్రంలో పాములు సంచరిస్తున్నాయి.. పంది కొక్కులు, ఎలుకలు తిరుగుతున్నాయి. అయినా పట్టించుకునే వారే లేకపోవడంతో శిథిలమై ప్రమాదకరంగా మారిన అంగన్‌వాడీ కేంద్రంలోనే పిల్లల చదువులు కొనసాగు తున్నాయి. పట్టణంలోని ఫరూఖ్‌నగర్ అంబేద్కర్ కాలనీలోని నెలకొన్న దుస్థితి ఇది. గతంలో వార్డు పర్యటనలో భాగంగా ఈ పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దానిని బాగుచేయాలన్న సంకల్పంతో మంగళవారం కాంగ్రెస్ నాయకులను అక్కడికి వెళ్లి మౌళిక సదుపాయాలను పరిశీలించాలని ఆదేశించగా, నాయకులు అక్కడికి వెళ్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, గిరిజన, ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, అగ్గనూరు బస్వం, ముబారక్ అలీ ఖాన్, అందె మోహన్, మురళీకృష్ణ (అప్పి), తదితర కాంగ్రెస్ నాయకులు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ తన సొంత ఖర్చులతో అంగన్‌వాడి కేంద్రంలో బండలు వేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యమాలు చేపట్టినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉన్నప్పటికీ గత నాయకులు ఎవరు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వార్డులో గత కౌన్సిలర్ ఉన్నప్పటికీ చిన్న సమస్యను కూడా ఎవరి దృష్టికి తీసుకురాకపోవడం, కనీసం దాతల సహకారంతోనైనా బాబు చేయించకపోవడం దారుణమన్నారు. ఇలాంటి సమస్యలను వార్డుల వారీగా తిరిగి ఎమ్మెల్యే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. చిన్నారులు చదువుకునే కేంద్రాలు ప్రమాదరహితంగా ఉండాలని, చిన్నారుల రక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై స్పందించిన మంత్రి జూపల్లి



కళాశాల భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త,జులై1 :** చేసిన పనికి సిగ్గుపడకుండా దాడులు చేస్తామని ప్రకటనలు చేయడం సహించబోమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మంత్రి జూపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరు బస్వం, మహ్మద్ ఇబ్రహీం, అందె మోహన్, ముబారక్, లింగారెడ్డిగూడ అశోక్, గంగమోని సత్తయ్య, తదితరులు మంత్రిని శాలువాలతో సన్మానించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే శంకర్ విరాళాలతో నిర్మిస్తున్న ప్రభుత్వజూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించారు.కళాశాలనిర్మాణ వ్యయం,తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యపోయారు. దాదాపు 80 శాతం నిధులు ఎమ్మెల్యే సొంతంగా భరిస్తూ, పట్టణ ప్రముకుల నుండి మరికొన్ని విరాళాలు స్వీకరించి చేపట్టిన ఈ కార్యక్రమానికి మంత్రి ముగ్ధులయ్యారు. గొప్ప ఆశయంతో విద్య కోసం ఎమ్మెల్యే శంకర్ పడుతున్న తపన తనను ఆకట్టుకుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌కు సెల్యూట్ చేశారు. వీరపల్లి శంకర్ లాంటివ్యక్తులుతమకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నందుకు గర్వ పడుతున్నానని అన్నారు. ఎలాంటి స్వప్రయోజనాలు, స్వార్థ చింతన లేకుండా భవిష్యత్ తరాల బాగు కోసం మంచి విద్యను అందించేందుకు సొంతనిధులు వెచ్చించిపూనుకోవడం గొప్పవిషయమన్నారు. అదేవిధంగా విద్యార్థులకుగత సంవత్సరం మధ్యాహ్న భోజనాన్ని సొంత ఖర్చులతోఎమ్మెల్యేశంకర్ ఏర్పాటు చేసిన విషయాన్ని మీడియా, కళాశాల అధ్యాపకులు మంత్రికి తెలపడంతో ఆయన ఎమ్మెల్యే శంకర్‌ను అభినందించారు.

---

### పన్నుల్లో పెద్ద చేయి.. వాటాల్లో మొండిచేయి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై1 :** కేంద్రానికి అందివచ్చే పన్నుల్లో పెద్దచేయి.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి బడ్జెట్‌లో మొండిచేయి చూపిస్తూ కేంద్రం వివక్ష కనబరుస్తుందని గిరిజన, ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు ధ్వజమెత్తారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న బహిరంగ భను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ బహిరంగ సభకు జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రానున్న నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి మండలం నుండి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు తమ అక్కసు వెళ్లగక్కుతూ ప్రతి విషయంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, తెలంగాణ ప్రభుత్వం నుండి కేంద్రానికి కూడా భారీ ఎత్తున పన్నులు అందుతున్నప్పటికీ అందుకు తగ్గట్టుగా నిధులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి చూపించారని, మెట్రో, ఆర్‌ఆర్‌ఆర్, మూసీనది ప్రక్షాళన, తదితర అంశాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, హరినాథ్ రెడ్డి, వీరేశం, రాజు, నరసింహులు, కొత్తూరు మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం, బీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### సేవల్లో క్రాంతి కిరణం సుమన్

**నందిగామ జులై1 ప్రభాతవార్త:** సమాజ వికాసంలో క్రాంతి కిరణం లా నందిగామ కాంగ్రెస్ యువ నాయకుడు శివగళ్ల సుమన్ దూసు కెళ్తున్నారు. గ్రామ శివారులో ఉన్న లక్ష్మీ ్మనరసింహ స్వామిదేవా లయానికి సొంత ఖర్చులు వెచ్చించి వెలుగులు తెచ్చారు. దేవాల యానికి కరెంటు సరఫరాకోసంవిద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ఆయన స్తంభాలు వేయించి కరెంటు పునరుద్ధరించడంపట్లచుట్టూరా ఉన్న భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అంతకు ముందు దేవాలయంలో సుమన్ ప్రత్యేక పూజలు చేశారు.

### మంత్రిని కలిసిన బిఆర్ఎస్ నేత పబ్బేశేఖర్

**నందిగామజులై1 ప్రభాతవార్త:**

నందిగామ మండలం చేగూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువనేత పబ్బేశేఖర్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రముఖ సామాజిక,రియల్ ఎస్టేట్ వ్యాపారవేత సర్వోత్తమ్ రెడ్డితో వెళ్లి మంత్రిని కలిసి అభినందనలు తెలియ జేసినట్లు శేఖర్ చెప్పారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కీసర, జూలై 1, ప్రభాతవార్త:** ఫీడర్ నిర్వహణ, పీఎంఐ, చెట్ల కొమ్మల కింద ఫీడర్లపై తెగిపోవడంతో పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని కీసర ఏఈ ఎస్.మురళీకృష్ణ తెలిపారు. రాంపల్లి దయార ఉపకేంద్రంలోని 11 కెవి కరీంగూడ ఎజిఎల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జాఫర్‌గూడ, తుర్క దాయర, బాలవికాస్, దాయర, ఎంజిఎల్ సర్వీసెస్, 11 కెవి రాంపల్లిదాయర ఎజిఎల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కీసర దాయర, బిస్లరీవాటర్‌ప్లాంట్, బాలకృష్ణరెడ్డి పౌల్ట్రీఫాం, నూకలగూడెం ఎజిఎల , మన్నె ఇంజనీరింగ్ పరిశ్రమలకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

### నేడు విద్యుత్‌కోత

**ఘట్‌కేసర్, జూలై 1,ప్రభాతవార్త:** వర్షాకాలపు నిర్వహణ పనులు, మరమ్మత్తు పనుల కారణంగా బుధవారం కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఉండదని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవ్వీ చందుపట్లగూడ ఫీడర్ పరిధిలోని చందుపట్లగూడ, ఎదులాబాద్, పోతరాజుగూడ, కొత్తగూడెంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కరెంట్ ఉండదని, 11 కెవి ఎదులాబాద్ ఎజిల్ ఫీడర్ పరిధిలోని చందుపట్లగూడ వ్యవసాయమోటార్లకు, ఎదులాబాద్, పోతరాజుగూడెం, కొత్తగూడెంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## ఎస్ఐ మహేందర్ సేవలు శ్లాఘనీయం



**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని రాచకొండ అదనపు డిసిపి వెంకటరమణ అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తోట మహేందర్ పదవీ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. అదనపు డిసిపి వెంకటరమణ ముఖ్యఅతిధిగా విచ్చేసి మహేందర్ దంపతులను శాలువా, పూలదండలతో సత్కరించారు. విధి నిర్వహణలో ఎఎస్‌గా మహేందర్ ఉత్తమ సేవలు అందించి ఎస్ఐగా పదవి విరమణ పొందారాని తెలిపారు. ఈసందర్భంగా పీఎస్ అధికారులు, సిబ్బంది ఆయనను సన్మానించి కానుకలు అందజేశారు. ఈకార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాం, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జె.శ్రీనివాస్, ఎస్ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి, సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు

### దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి...

**షాబాద్, జులై 1, ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించ తలపెట్టిన సమ్మెకు సంబంధించిన నోటీసును షాబాద్ మండల పరిధిలోని చందన్ వెల్లి పిహెచ్సిలో సిహెచ్‌ఓకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1)సి, ఆర్టికల్ 21, 24, 39 (డి ) కి విరుద్ధమైనవని అన్నారు జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో షాబాద్ మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఆశ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని ఆశా వర్కర్లకు స్థిర కనీస వేతనం నెలకి 26,000గా నిర్ణయించాలని తదితర డిమాండ్లతో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### అమ్మవారి ఘటానికి పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు

**కంటోన్మెంట్,జూలై 1 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాలి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని కాంగ్రెస్ నేత రామోహన్ ఆధ్వర్యంలో మంగళవారం రెజిమెంటల్ బజార్‌లోని శ్రీ అంగాల పరమేశ్వర దేవాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఘటాల ఊరేగింపులో సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ దేవాలయం చైర్మన్ అరవింద్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నేతలు ముప్పిడి మధుకర్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, సి.బద్రినాథ్ యాదవ్, శ్రీనాథ్, శేఖర్ ముదిరాజ్, బాస్కర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.